నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 2 జనవరి 2024
TUESDAY, JANUARY 2, 2024 | HYDERABAD | పేజీలు PAGES : 8



## హ్యాపీ న్యూ ఇయర్

తెలంగాణ భవన్‌లో సోమవారం గ్రేటర్ పారిశుధ్య కార్మికులతో కలిసి భోజనం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేయర్ విజయలక్ష్మి తదితరులు



నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం ప్రారంభమైన నుమాయిష్ సందడి



బంజారాహిల్స్ రోడ్ నం.12లో ఉన్న పూరి జగన్నాథ్ ఆలయానికి సోమవారం భారీగా తరలివచ్చిన భక్తులు



నుమాయిష్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపికను అందిస్తున్న సొసైటీ అధ్యక్షుడు మంత్రి శ్రీధర్‌బాబు, సభ్యులు

# నయా సాల్ జోష్..
# చలో నుమాయిష్

నాంపల్లిలో ఎగ్జిబిషన్ సందడి.. 83వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన

సెంటర్ స్ప్రెడ్‌లో..

ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హాజరైన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

నగరంలో ప్రతియేటా కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నిర్వహిస్తున్న నుమాయిష్ సందడి మళ్లీ మొదలైంది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 83వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను సోమవారం ఐటీ శాఖ మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 1938లో ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రారంభమైన ఎగ్జిబిషన్ 1946లో ఎగ్జిబిషన్ మైదానంలోకి మారింది. 26 ఎకరాల సువిశాల మైదానంలో ప్రస్తుతం సందర్శకుల కోసం 2400 స్టాల్స్ అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ కార్యదర్శి బి.హన్మంతరావు తెలిపారు. **- సిటీబ్యూరో, జనవరి 1 (నమస్తే తెలంగాణ)**



## వందేభారత్ రైళ్లన్నీ ఫుల్

ఎస్‌సీఆర్ పరిధిలో నాలుగు రైళ్లు

అన్ని రైళ్లల్లో వందశాతానికి మించి ఆక్యుపెన్సీ

3



## సౌండ్ పొల్యూషన్.. ఆరు పబ్బులపై కేసులు

బంజారాహిల్స్, జనవరి 1: న్యూఇయర్ వేడుకల్లో భాగంగా మోతాదుకు మించి శబ్ద కాలుష్యాన్ని కలిగించినందుకు జూబ్లీహిల్స్‌లోని ఆరు పబ్బుల నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా జూబ్లీహిల్స్ రోడ్ నెం 45లోని హాలో పబ్, రోడ్ నం 10లోని టారో పబ్, రోడ్ నం 37లోని మకావ్ పబ్, రోడ్ నం 36లోని జెనా పబ్, గ్రీస్ మంకీ పబ్, లఫ్ట్ పబ్‌లలో విపరీతమైన శబ్దాలతో మ్యూజిక్ ప్లే చేస్తున్నారని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆయా పబ్బుల నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

# తాగి రోడ్డెక్కి..



గ్రేటర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కిన 3 వేల మంది

- కొత్త ఏడాదిలో తొలిరోజే కౌన్సెలింగ్‌కు మందుబాబుల పరుగులు
- మద్యం మత్తులో వ్యక్తిని బైక్‌తో ఢీకొట్టిన కానిస్టేబుల్
- చల్లని బిర్యానీ ఉడకని ముక్కలంటూ అబిడ్స్‌లో ఘర్షణ

2

ట్రై పోలీసు కమిషనరేట్‌లలో నమోదైన డీడీ కేసులు

| | |
|---|---|
| హైదరాబాద్ | :1243 |
| సైబరాబాద్ | :1241 |
| రాచకొండ | : 517 |
| మొత్తం | :3001 |

